
ఈ వారం కథ



# సూపర్ స్టార్

**◆ వి.జగన్ మోహన్ ◆**

సాయి మందిరం కనీవిని ఎరుగనంత కోలాహలంగా, కన్నుల పండువుగా వుంది.

అత్యద్భుతంగా అలంకరించారు.

రంగు రంగుల జీరో బల్బులు లక్షల సంఖ్యలో మందిరం ఆవరణలోపల, మందిరం బయట వెంటిలేషన్‌కు ఎంతో నేర్పుగా అలంకరించారు.

అంతటితో తృప్తి పడలేదు.

వివాహమందిరం బయట కనుచూపు మేర "సుస్వాగతాలు" కట్టిన ఆర్చీలతో నింపారు. ఆర్చీకి ఆర్చీకి మధ్య కరెంటు వైర్లతో నిలువుగా కనెక్షన్ కలుపుతూ ఆర్చీలున్నంత వరకు రంగు రంగుల చిన్న బల్బులను రోడ్డుపై దేదీప్యమానంగా వెలిగించారు.

మందిరం బయట రోడ్డు కిరువైపులా వందలాది కార్లు.

రంగు రంగుల కార్లు.

ఫారిన్ కార్లు.

పడవంత వున్న కార్లు.

ఆ కార్ల సోయగం చూడ రెండు కళ్ళూ సరిపోవన్నంతగా వుంది ఆ అద్భుత దృశ్యం.

వివాహానికి రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ప్రముఖులే కాక, సినీరంగానికి చెందిన అతిరథ మహారథులంతా అక్కడే వున్నారు.

'బాలీవుడ్ బేలలు'

'మద్రాసు మసాల సుందరీమణులు'

'ఆంధ్ర తాజా రోజాలు'

అందరూ వచ్చిన వారి కళ్ళు జిగేలుమనిపిస్తున్నారు. దేవలోక అప్సరసలు భూలోకంలో విహరిస్తున్నట్లుగా వుంది.

రాజకీయాలలో రాటుదేలిన వృద్ధజంబుకాలు ఆ అందాలకు నోరు తెరచి సొంగ కారుస్తున్నారు. వెంటనే దస్తీలతో తుడుచుకుంటున్నారు.

ఆ తారల పరిచయానికి తెలిసిన సినిమా వాళ్లని పట్టున్నారు.

ఆ ఆవరణలో వారంతా ఖరీదైన వారే.

ఆవరణ ఇవతల వేలలో జనం. ఇసుక వేస్తే రాలనంత.

ఆ ఉత్సవం తమ కుటుంబంలో ఒక సభ్యునిదిగా, ఆనందంతో కేరింతలు కొడ్తున్నారు. జేజేలు పలుకుతున్నారు. డాన్సు చేస్తున్నారు.

ఏమిటిదంతా?

ఎందుకింత హడావిడి?

ఏ ధనికుని వివాహవేడుక జరగనంత ఆర్భాటంగా వున్న ఈ వివాహం ఇంతకూ ఎవరెవరికి?

ఆంధ్రుల అభిమాన హీరో సూపర్ స్టార్ బాబురావుకు, ప్రఖ్యాత పారిశ్రామికవేత్త ఈశ్వర లింగం ఏకైక కుమార్తె విజయతో వివాహం జరుగుతోంది.

బాబురావు వివాహం కొన్నివేల కన్నెపిల్లల గుండెల్లో తీరని వ్యధను కలుగజేసింది.

◆◆◆

**దేవలోక అప్సరసలు భూలోకంలో విహరిస్తున్నట్లుగా వుంది.**

◆◆◆

కాలేజీ బ్యూటి విజయ వివాహ వార్త తెలియగానే ఓ అరడజను కుర్రాళ్ళు కాలేజి వదిలి మజ్నూలై రోడ్డున పడ్డారు.

అంతటి సంచలనం సృష్టించే అందాల జంట ఈనాడు ఒకటవుతున్నారు.

ఆ రోడ్డున నడిచే ప్రేక్షకులు సందర్భం తెలియగానే ఆ కనుల పండుగైన దృశ్యం ప్రత్యక్షంగా చూసి ఆనందించే భాగ్యం లేదు కదా అని విచారిస్తూ ముందుకు కదుల్తున్నారు.

బాబురావును ప్రేమించిన కన్నె పిల్లలు "మాకు నీవు దక్కలేదు. ఈ జన్మకింతే అనుకుంటాము. నీవైనా సుఖపడు" అని స్వయంగా దీవించి గుండె బరువు కొంత తగ్గించుకోవాలని చాలా శ్రమపడి వచ్చారు.

వారి అందం అభిమానులైన యువకులకు కనుల విందు చేస్తూ వారి ఉత్సాహాన్ని పెంచగలిగిందే కాని పాపం వారికి బాబురావును చూసే భాగ్యం కలుగలేదు.

అభిమానులు వీరాభిమానంతో ఉదయం నుండి గంటలు గంటలు మండుటెండలో నడిరోడ్డును బ్లాకు చేస్తూ కేరింతలు కొడ్తూ డాన్సు చేస్తూనే ఉన్నారు.

ఎవరి కోసం సుముహూర్తం ఆగదు కదా! రాత్రి పదిగంటల పదిహేను నిమిషాలకు బాబురావు విజయ మెడలో మూడుముళ్ళు వేశాడు.

అందమైన విజయ పెండ్లి కూతురుగా మరింత అందంగా వుంది.

తెల్లని విజయనంటిపై రవ్వల నగలు మరింత వన్నెతో వెలిగిపోతున్నాయి.

## ఈ వారం కథ



విజయ ముఖంలో ఆనందం దాచాలన్నా దాగటంలేదు. కోరి వరించిన హీరో లక్షలాది కన్నెపిల్లలు అసూయపడగా ఈనాడు తన స్వంతం అవుతున్నాడు.

ఈశ్వరలింగానికి తన కూతురు సినీ నటుని భార్య కానటం ఇష్టం లేదు. తన అంతస్థుకు తగ్గ పెద్ద ఇండస్ట్రియలిస్టు కొడుకును అల్లుడిగా వేసుకొని అతనికి తన బాధ్యతలు అప్పగించాలని ఆశించాడు.

విదేశాల్లో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ పై స్పెషలైజేషన్ చేసిన చక్కని కుర్రాణ్ని మాట్లాడాడు.

ఈశ్వరలింగం ఏకైక కూతురు, చదువుకున్న అందమైన అమ్మాయిని ఎవరు కాదనగలరు? అతను సంతోషంగా ఒప్పుకున్నా విజయ కాదంది.

తన నటనతో లక్షలాది కన్నె పిల్లల మనసులు దోచిన సూపర్‌స్టార్ బాబురావు అభిమానుల్లో ఒకరిగా విజయ సరిపెట్టుకోలేదు.

తనకు మాత్రమే బాబురావుకి అర్ధాంగి కాగల అర్హతలున్నవని పూర్తిగా విశ్వసించింది.

నిజమే! అందంలో సినీతారలకు తీసిపోదు. ఐశ్వర్యంలో కోటీశ్వరుడైన పెద్ద పారిశ్రామికవేత్త ఈశ్వరలింగానికి ఏకైక సంతానం.

'తనను ప్రాణాలతో చూడాలంటే బాబురావుతో వివాహం జరిపించాల్సిందే' అని తండ్రికి అల్టిమేటం జారీ చేసింది.

అపురూపంగా పెంచిన అందాలపట్టి కోరిక కాదనలేకపోయాడు.

బాబురావు మొదట విముఖత చూపినా, ఈశ్వరలింగం అంతులేని సంపద, విజయ అందం అతన్ని ఒప్పుకునేలా చేశాయి.

ఇదండీ ఈనాటి వివాహానికి గల గత చరిత్ర!

ఇక వర్తమానంలోకి వద్దామా?

ఈశ్వరలింగం వివాహం, విందుభోజనం, వినోదకార్యక్రమాలు అన్నీ తన స్టేటస్‌కు తగినట్లుగా "నభూతో నభవిష్యత్" అన్నట్లు జరిపించాడు.

కూతురి కోరికపై ఆ రాత్రి శోభనం ఏర్పాటు జరిగింది.

ఆధునిక యువతి విజయ నిరాడంబరంగా తెల్లటి ఉల్లిపొర చీరలో అభిసారికలా గదిలో ప్రవేశించింది.

అందంగా మెరిసిపోతూ విలాసంగా వున్న బాబురావు చిరునవ్వుతో ఆహ్వానించాడు.

బాబురావును చూడగానే విజయ మనసు మైమరిచింది.

సినిమాలలోని ప్రేమ సన్నివేశాలు మదిలో మెదిలాయి.

'కంత్రీ మొగుడు' సినిమాలో హీరోయిన్ను వానలో హత్తుకున్న దృశ్యం.

'తిరుగుబోతు అల్లుడు' సినిమాలో హీరోయిన్‌తో గడ్డిలో దొర్లిన సంఘటన.

'కేడీరౌడీ' సినిమాలో స్విమ్మింగు పూల్‌లో చిలిపి చేష్టలు...

ఓహ్! ఒకటొకటి సినిమాలో ఫ్లాష్ బ్యాక్‌లా మదిని తొలచి మదనతాపం పెంచింది.

హీరో చిరునవ్వుతో చూస్తున్నాడే కాని అడ్వాన్సు కావటం లేదు.

"అల్లరి భామ అందాల మొగుడు" సినిమాలోలా తానే చొరవ చేయాలని నిర్ణయానికొచ్చింది.

అయినా ఆశించిన వస్తువు అందుబాటులోకి వచ్చాక ఆగటం సాధ్యమా?

మొదట తన వంటి మీది వస్త్రాలు ఒకటొకటి తీసివేస్తూ "రాణి మొగుడు" సినిమాలో హీరోయిన్‌లా హీరోను రెచ్చగొట్టాలని ప్రయత్నించింది.



## ఈ వారం కథ




పాలరాతిలాంటి తెల్లటి శరీరంపై నూలుపోగు లేకుండా గ్రీకు శిల్పంలా నిల్చుంది.

పిరుదులు తగిలే నల్లటి కురులు, గుండ్రటి ముఖం, అయస్కాంతంలా ఆకర్షించే పెద్ద పెద్ద కళ్ళు, అందుకోమని ఆహ్వానించే రోజా రంగు పెదవులు, నిటారైన చక్కని ముక్కు, చిన్న గదుమ, తల భుజాలపై వాలినట్లు గాకుండా నిటారుగా నిలబెట్టే చక్కటి మెడ, మెడ క్రింద ప్రపంచ రసికులందరిని దాసోహం చేసుకోగల గుండ్రటి బిగువైన రెండు పాలకొండలు, పల్చటి కడుపు, లోతైన బొడ్డు, బలమైన తొడలు, బిగువైన పిరుదులు... ఆ అందం సృష్టించిన బ్రహ్మకే మనసు చెదిరేలా వుంది.

పాలకోసం చూసె పసిపాపలా బేలగా చూస్తున్న అతన్ని తానే అడ్వాన్సయ్యి వంటి మీద వస్త్రాలు ఒకటొకటిగా తానే తప్పించింది.

ఇద్దరు రతీమన్మధుల్లా వున్నారు. విజయ బాబురావు నగ్న శరీరాన్ని చూసింది. కసరత్తు చేసిన బలమైన శరీరం. వెడల్పాటి ఛాతి, సింహపు నడుము, టోటల్‌గా అతని మగసిరికి విజయ శరీరంలో నుండి మదనతాపంతో ఆవిరులు బయటికి వస్తున్నాయి.

బాబురావు మొహం సిగ్గు బిడయాలను పారద్రోలింది.

'తలపులు' ఆకాశాన్నంటగా తలుపులు తానే వేసింది.

ఏ సినిమాలో చూడనటువంటి అద్భుతమైన డబుల్ కాట్. రోజ్‌వుడ్‌తో, చక్కని నగిషీ పనితో వున్న ఆ మంచం మీద బూరుగు దూది పరుపు, మ్యాచింగు టీపాయి మీద ఎన్నో రకరకాల స్వీట్సు, పండ్లు, తెల్లటి గాజు గ్లాసులో పాలు.

పాలగ్లాసు భర్తకు అందించింది.

బాబురావు గ్లాసందుకుని ఒక్క చుక్క లేకుండా త్రాగేశాడు.

తెల్లగ్లాసు బోసిగా కనపడి విజయకు పిచ్చి కోపం వచ్చింది.

"నన్ను పాల రుచి చూడనివ్వవా?" అంటూ అమాంతం బాబురావు మీదికి లంఘించి, అతని ముఖాన్ని రెండు చేతుల్లోకి తీసుకుని అతని నోటిలోకి తన నోటిని జరుపుతూ, బాబురావు క్రింది పెదిమి తన రెండు పెదిమల మధ్యన పట్టేసి ఆ పెదిమలకు అంటిన పాలరుచిని పీల్చేసింది.

ఇంత ఘాటు ముద్దుకు అతను దిమ్మెర పోయాడు.

విజయగర్వంతో "నీవు చేసిన చిలిపి పనికి నా జవాబు" అంది విజయ.

అతనితో పెదిమలు కలిపిన విజయలో మోహం ద్విగుణీకృతం అయ్యింది.

ఆలస్యం చేయకుండా లైట్లు ఆర్పింది.

తనుకంతో గట్టిగా అల్లుకుంది.

నఖక్షతాలు, దంతక్షతాలు.

హీరో ఒంటి నిండా గాట్లు.

తెల్లటి శరీరం ఎర్రగా కమిలింది.

పొట్లగిత్త ఒక్క మూపురంతో కుమ్మితే, విజయ తన రెండు మూపురాలతో హీరో ఒళ్ళంతా కుమ్మింది.

మన్మథ సామ్రాజ్యంలో అసలైన హీరో తానే నని తేల్చింది.

అరగంట ప్రణయ ప్రళయం తదుపరి ప్రశాంతంగా ఉంది.

విజయ ప్రేమగా బాబురావు ఉంగరాల జుట్టు చేతితో నిమురుతూ "ఏమండీ!" అంది గోముగా

మత్తుగా కండ్లు మూసిన బాబురావు "ఊ" అన్నాడు.

"ఇకనైనా మాట్లాడండి" అంటూ అతని పెదిమలపై గట్టిగా ముద్దాడింది.

"ఏం మాట్లాడమంటారు?"

నన్ను ఎటువంటి పరిస్థితిలోనైనా కంటికి రెప్పలా కాపాడమన్నారు. సినిమాలలోని ప్రమాద సన్నివేశాలలో, నిజ జీవితంలోని ఆపద సమయాలలో నాలా నువ్వే నటించి నా కోసం ప్రాణాలకు తెగించి పోరాడమన్నారు.

మహిళా అభిమానులు హద్దు మీరే పరిస్థితిలో తాను తట్టుకోలేనని నన్నే ముందుకు తోసి, తాను తప్పించుకు వెళ్ళేవారు.

ఈ రోజువారి మనసు ఎందుకు మారిందో "ఈ పోరులో" తానె పాల్గొంటానని పట్టు పట్టారు. నేను మీరు ఆ కష్టాలు భరించలేరు సార్! నన్నే వెళ్ళనివ్వండి అన్నాను. ఎంత చెప్పినా వినలేదు. తిట్టారు. కొట్టారు. అయినా బలవంతంగా పక్క గదిలో బంధించి రావలసి వచ్చింది. నిజం మీరే చెప్పండి? సుకుమార శరీరులైన మన సూపర్ స్టార్ బాబురావు గారు ఆగడాలు తట్టుకోగలిగే వారా?" అన్నాడతను.

విజయ కెవ్వున కేక వేస్తూ "ఏమిటి నువ్వనేది ? నువ్వెవరు?" అంది భయం భయంగా.

అతను తాపీగా "నా పేరు సన్యాసి! నేను బాబురావు గారి డూపును" అన్నాడు.

విజయ నిలువు గుడ్లతో అలాగే చూస్తుండి పోయింది.

---


టీనేజ్ క్రేజ్ సీరియల్

ప్రతి అక్షరంలో ప్రేమ చప్పుడు ధ్వనించే
అనుభూతుల వలయం
మధుర విషాద తరంగం....
అమెరికాలో చదువుతున్న
ఆంధ్ర యువకుడు
రావులపాటి రాజీవ్ చంద్ర
ఆంధ్ర యువత కోసం రాస్తున్న
సరి కొత్త ప్రేమకథ

